

2 లో..

## ఎదురెదురుగా ఢీకొన్న ఇసుక లారీ, టిప్పర్


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 29 ఏప్రిల్ 2026 పేజీలు : 14


# రాష్ట్రంలో మళ్లీ వచ్చేది

# కాంగ్రెస్ ప్రభుత్వమే

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 కోట్లతో బుల్లెట్ ట్రైన్ హబ్ ఏర్పాటు

భారత్ ఫ్యూచర్ సిటీ లో భాగంగా గ్రీన్ ఫీల్డ్ హైవేలు, హై స్పీడ్ ట్రైన్ లు, డ్రై పోర్ట్ నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం

ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

ప్రధాన పారిశ్రామిక హబ్ గా మిర్యాలగూడను తీర్చిదిద్దుతాం

- మంత్రి కోమటిరెడ్డి



2 లో..



2 లో..

## వందల మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్ విజయవంతం

# కిడ్నీ రోగికి 'చేతన్' ప్రాణదానం!

2 లో..

యశోద వైద్యుల అద్భుతం.. మృత్యువును జయించిన నల్గొండ మహిళ

చౌటుప్పల్‌లో చికిత్స వివరాలు వెల్లడించిన నెఫ్రాలజిస్ట్ డా. చేతన్ వీరమనేని






## రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

# రబీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**చిట్యాల ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండల కేంద్రంలోని ఉదయ్ రైస్ మిల్, వెంకటేశ్వర రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లు యజమానులతో ఆయన మాట్లాడుతూ ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రోజుకు కనీసం 10 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని, పనిని తగ్గించకుండా పూర్తి సామర్థ్యంతో కొనసాగించాలని చెప్పారు. అలాగే ...మిగతా 2లో

# ఎదురెదురుగా ఢీకొన్న ఇసుక లారీ, టిప్పర్

**మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు మండలం పొలడుగు గ్రామంలో వలిగొండ బిత్రోరూరు ప్రధాన రహదారిపై ఇసుక లారీ టిప్పర్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. ఈ సంఘటనలో రెండు వాహనాల డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి. తృటిలో ప్రాణాపాయం తప్పింది. గాయపడిన డ్రైవర్లను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండి ఎదురుగా వస్తున్న టిప్పర్ ను ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లారీ, టిప్పర్ ముందు భాగాలు దెబ్బతిన్నాయి. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలు సర్వీసు రోడ్ల ద్వారా వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గురైన లారీలను ప్రధాన రహదారిపై నుండి తొలగించారు. లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో పెద్ద శబ్దం రాగా గ్రామస్తులు ఒకింత భయాందోళనకు గురయ్యారు. ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వందల మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్ విజయవంతం

**నాంపల్లి, ఏప్రిల్,28(ప్రజా జ్యోతి):**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొన్ని వందల మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్ చేయడం జరిగింది. అందులో భాగంగానే మంగళవారం నాంపల్లి మండలంలో కొంత మందికీ మరల పరీక్ష చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి (సంజీవ) రెడ్డి రాజు, నాంపల్లి టౌన్ ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకన్న, మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్, వార్డ్ సభ్యులు కామిశెట్టి నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదెపాక నాగరాజు, సోషల్ మీడియా టౌన్ ఇంచార్జ్ కామిశెట్టి యాదయ్య , కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రబీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు పడే సూచనలు ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తనిఖీ సమయంలో గోదాముల్లో గన్ని బ్యాగుల నిల్వలు, స్థలము, అన్‌లోడింగ్ జరుగుతున్న లారీలను పరిశీలించిన కలెక్టర్ రోజుకు ఎన్ని లారీలు అన్‌లోడ్ అవుతున్నాయని, ప్రస్తుతం ఎంతమంది హమాలీలు పనిచేస్తున్నారని....? వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరానికి అనుగుణంగా మరింత మంది హమాలీలను నియమించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అన్లోడింగ్ తొందరగా చేయకపోతే సంబంధిత మిల్లులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైతే రా రైస్ మిల్లు నుంచి హమాలీలను తీసుకొచ్చి వారితో అన్లోడింగ్ చేయించాలని, ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన కుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని మిల్లు యజమానులను కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రాంపతి నాయక్, తహసీల్దార్ విజయ్, పౌరసరఫరాల డిటి ప్రదీప్, మిల్లు ఓనర్లు రమేష్, నరేష్, జిపిఓ జ్యోతి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# కిడ్నీ రోగికి 'చేతన్' ప్రాణదానం!

## యశోద వైద్యుల అద్భుతం.. మృత్యువును జయించిన నల్గొండ మహిళ

## చౌటుప్పల్‌లో చికిత్స వివరాలు వెల్లడించిన నెఫ్రాలజిస్ట్ డా. చేతన్ వీరమనేని

**చౌటుప్పల్, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి)**

ఆమె కిడ్నీలు పనిచేయడం మానేశాయి.. ఒళ్లంతా వాపులతో మృత్యువు కళ్లముందు కనిపిస్తోంది.. అశోక్త స్థితిలో ఉన్న ఆ మహిళకు ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ చేతన్ వీరమనేని అపర ధన్వంతరిలా మారి పునర్జన్మ ప్రసాదించారు. అత్యంత ప్రమాదకరమైన 'రాపిడ్లీ ప్రోగ్రెసివ్ రీనల్ ఫెయిల్యూర్'నుంచి ఆమెను క్షేమంగా బయటపడేసి వైద్య రంగంలో తనదైన ముద్ర వేశారు. మంగళవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చేతన్ ఈ అరుదైన చికిత్స వివరాలను వెల్లడించారు.

### డాక్టర్ చేతన్ సమయస్ఫూర్తి..

నల్గొండ జిల్లాకు చెందిన 40 ఏళ్ల మహిళ ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి వచ్చినప్పుడు, ఆమె కిడ్నీలు గంటల వ్యవధిలోనే




విఫలమవుతున్నట్లు డాక్టర్ చేతన్ గుర్తించారు. కాలంతో పోటీ పడుతూ ఆయన నేతృత్వంలోని బృందం వెంటనే రంగంలోకి దిగింది. అల్ట్రాసౌండ్ గైడెడ్ బయాప్సీ నిర్వహించి, వ్యాధి మూలాలను పట్టుకోవడంలో డాక్టర్ చేతన్ చూపిన చొరవ బాధితురాలి ప్రాణాలు కాపాడింది.

### శాశ్వత నష్టం నుంచి విముక్తి..

హిస్టోపాథాలజీ, ఇమ్యునోఫ్లోరోసెన్స్ వంటి అత్యాధునిక పరీక్షల ద్వారా వ్యాధిని విశ్లేషించి, డాక్టర్ చేతన్ అందించిన ప్రత్యేక చికిత్సతో కిడ్నీలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకున్నాయి. "చాలా కేసుల్లో కిడ్నీలు శాశ్వతంగా పాడైపోయే ప్రమాదం ఉంటుంది, కానీ సకాలంలో స్పందించడం వల్లే ఆమెను రక్షించగలిగాం" అని డాక్టర్ చేతన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో హాస్పిటల్ బృందం వాసు కిరణ్ రెడ్డి, గజం వెంకటేశ్వర్లు, నితిన్ పాల్గొన్నారు

# రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 కోట్లతో బుల్లెట్ ట్రైన్ హబ్ ఏర్పాటు

## భారత్ ఫ్యూచర్ సిటీ లో భాగంగా గ్రీన్ ఫీల్డ్ హైవేలు, హై స్పీడ్ ట్రైన్ లు, డ్రై పోర్ట్ నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం

## ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## ప్రధాన పారిశ్రామిక హబ్ గా మిర్యాలగూడను తీర్చిదిద్దుతాం - మంత్రి కోమటిరెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ, సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ కుటుంబ సభ్యులను ఓదార్చేందుకు మిర్యాలగూడ కు వచ్చిన ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజా ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా నేషనల్ హైవేలు, గ్రీన్ ఫీల్డ్ హైవేలు, హై స్పీడ్ ట్రైన్ లు, డ్రై పోర్టుల నిర్మాణాల ఏర్పాటు కు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 కోట్లతో బుల్లెట్ ట్రైన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన డిపిఆర్ ఈ ఏడాది నవంబర్ నాటికి పూర్తవుతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు కేవలం రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి నిధుల కోసమేనని అన్నారు. పదేళ్లు కొల్లాడి సాధించిన తెలంగాణాని అభివృద్ధి చేయలేని బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని చురకలంటించారు. రాష్ట్రానికి బిఆర్ఎస్ నాయకులు చేసిన విధ్వంసం పై ప్రజలు ఆగ్రహించి,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావులు పని లేక ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని జోస్యం చెప్పారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చాలా బలంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో కూడా 12 స్థానాల్లో విజయం సాధించి క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు, సస్యశ్యామలం చేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో మిర్యాలగూడను ఒక ప్రధాన పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. నేషనల్ హైవేపై నిర్మించాల్సిన ఫ్లైఓవర్ పనుల గురించి ఇప్పటికే కాంట్రాక్టర్ల తో చర్చలు జరిపామని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వానికి కూడా అధికారికంగా లేఖ రాశామని, జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ల నిర్మాణం పనులు వేగవంతం చేస్తామన్నారు. హైవే పై ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రెండోసారి ఎమ్మెల్సీ గా ప్రొఫెసర్ కోదండరాం ఎన్నిక పట్ల హర్షం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరామ్ మరోసారి ఎమ్మెల్సీగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ జన సమితి పార్టీ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు లావూరి క్రాంతికుమార్.మంగళవారం కోదండరాం ని రాష్ట్ర పార్టీ కార్యాలయం లో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పెద్దలు కోదండరాం చట్టసభలలో తమ వాణి ని, ప్రజా సమస్యలను వినిపించడానికి అవకాశం రావడం ఆనందదాయ కమన్నారు.ఉద్యమ రథసారథి కోదండరామ్ కి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# గోల్ షాట్ బాల్ లో సేక్రెడ్ హార్ట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ లో నిర్వహించిన 1 వ రాష్ట్ర స్థాయి గోల్ షాట్ బాల్, షూటింగ్ బాల్ పోటీలో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం. తానయ్య, జిల్లా గోల్ షాట్ బాల్ సెక్రటరీ చాంద్ పాషా మంగళవారం తెలిపారు. వివిధ జిల్లాల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ఆట తీరును కనబరిచి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. షూటింగ్ బాల్ పోటీలో బాలుర జట్టు కె హర్షవర్ధన్, జి. చరణ్ తేజ్, టి.మణిదీప్, ఓ.శివస్వామి, ఎస్.అభినయ్ విద్యార్థులు రెండో స్థానంలో నిలవడంతో పాటుగా, జాతీయ స్థాయి గోల్ షాట్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. బాలికల విభాగంలో కె పౌర్ణమి, బి నీత శ్రీ, వర్షిత, సుమశ్రీ జట్టు జాతీయస్థాయి గోల్ షాట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ జాతీయ స్థాయి పోటీలు మే నెలలో ఢిల్లీ, బాపట్లలో జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, సెక్రటరీ తో పాటు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు మధు

**ఆలేరు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రియంబర్ మెంటును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు కందుల మధు అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వారిని ఆలేరు పోలీసులు




ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులతో సమస్యలు తొలగిపోవని వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ లను విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

# ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీరు దారుణం

### ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

### విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

**కోదాడ టౌన్, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలోని ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కోదాడ పట్టణం పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏప్రిల్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించి విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. గత 20 ఏళ్ల క్రితం పరిస్థితి చూస్తే ఉద్యోగి రిటైర్ కావడానికి నాలుగు రోజుల ముందే రావాల్సిన అన్ని బకాయిలు చేతికి వచ్చేవి కానీ, నేడు రిటైర్ అయ్యి ఏళ్లు





గడుస్తున్నా ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం దురదృష్టకరం అని మండిపడ్డారు. ?సకాలంలో రిటైర్మెంట్ బకాయిలు అందక ఆర్థిక ఇబ్బందులతో ఎంతోమంది విశ్రాంత ఉద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని, ఇది వారి ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలన్నింటినీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు జానయ్య, గులాం ఎస్దాని, భ్రమరాంబ, బాలేమియా, హాజీ నాయక్, భూపాల్ రెడ్డి, జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరన్ని సధ్వినియోగం చేసుకోండి .

### సర్పంచ్ మారోజు పార్వతమ్మ వెంకటాచారి.

**నడిగూడెం, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**



మండలం లోని కరివిరాల గ్రామం లో బుధవారం రోజున సర్పంచ్ మారోజు పార్వతమ్మ ఆధ్వర్యంలో మ్యాక్స్ విజన్ హాస్పిటల్ (ఖమ్మం) వారిచే ఉచిత కంటి పరీక్ష గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఉదయం 10 గంటల నుండి నిర్వహించటం జరుగుతుందని కంటి సమస్య ఉన్న వారు అందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

### మంటల నార్పుతున్న సర్పంచ్ : దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం,ఏప్రిల్ 28 ,ప్రజా జ్యోతి:**



నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రక్కనగల రాజావారు నిర్మించిన బావి వద్ద చెత్తాచెదారంతో పూడిపోగా అట్టి చెత్తకు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మంటలు రావటంతో చుట్టుపక్కల ప్రజలు చూసి సర్పంచ్ కు పోలీస్ వారికి సమాచారం అందించడంతో వెంటనే ఆ ప్రాంతానికి చేరుకొని ప్రజలు, పోలీసులతో కలిసి సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మంటలు ఆర్పటంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.బావి చుట్టుపక్కల నాలుగైదు గడ్డివాములు ఉండటంతో గడ్డివాములకు మంటలు అంటుకుంటే భారీ ప్రమాదాలు జరిగేవేమోనని ప్రజలు ఆందోళన చెందారు. కోదాడ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తి స్థాయిలో మంటలు ఆర్పటంతో ప్రమాదం తప్పడంతో ప్రజలు ఊపిరి పిలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పట్ల అప్రమత్తంగా ఉంటూ... సన్మార్గంలో నడిపించాలి

**నాంపల్లి, ఏప్రిల్,28(ప్రజా జ్యోతి)**

:పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల బాధ్యతేనని సూపర్వైజర్ మంజుల పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పసునూరు సెక్టార్లో అన్ని అంగన్వాడి కేంద్రాలలో కిషోర బాలికల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు డ్రగ్స్ కు అలవాటు పడటం, చెడు ప్రవర్తనకు లోను కాకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. ఆడపిల్లలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా రక్షణ, భద్రతతో చదువుకునే అవకాశాన్ని కల్పించుకోవాలి. ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండే వరకు వివాహం చేయరాదు. 14 నుంచి 18 ఏళ్ల మధ్య గర్భం దాల్చడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయి. పిల్లల దురుసుగా, అవహేళనగా ప్రవర్తించే వారిని శిక్షించడానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని అన్నారు. పిల్లలకు ఎవరైనా ఎలాంటి ఇబ్బంది కలిగించిన, ఎదురైన 1098 లేదా 100 సైబర్ క్రైమ్ హెల్ప్ నెంబర్ లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పిల్లల పట్ల అప్రమత్తంగా ఉంటూ వారిని సన్మార్గంలో నడిపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసూన గ్రామ పోలీసు అధికారి శివ, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్స్ యడమ సుమతమ్మ, భాగ్యమ్మ ,ధనమ్మ, నాగమణి, కిశోర బాలికలు, తల్లిదండ్రులు ,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబాన్ని ఓదార్చి, పాడే మోసి...!

## జర్నలిస్ట్ మధుకు ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ):**

గుండెపోటుతో హఠాన్మరణం చెందిన సీనియర్ జర్నలిస్ట్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సి పి ఆర్ ఓ మారబోయిన మధుసూదన్ కు తుది కన్నీటి నివాళులు అర్పించారు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఆయన తనయుడు ఎన్ బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ లు. మంగళవారం పట్టణంలోని అశోక్ నగర్ లో ఉన్న మధుసూదన్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కష్టకాలంలో గుండె ధైర్యంతో ఉండాలని కోరారు. అనంతరం మధుసూదన్ పాడేమోసి అతనిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిజంలో నిబద్ధతతో వ్యవహరించిన మంచి వ్యక్తి మధుసూదన్ అన్నారు. సమాజాన్ని మేలుకొలిపేలా ఎన్నో కథనాలు రాసిన మధుసూదన్ మృదు స్వభావిగా అందరితో ఆత్మీయంగా ఉండే వారిని గుర్తు చేశారు. అతని మరణం కుటుంబానికే కాకుండా, పాత్రికేయ వర్గానికి, సమాజ సేవకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, వింజం శ్రీధర్, కౌన్సిలర్ ఇలియాస్ ఖాన్, ముజీబ్,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, షోయబ్ తదితరులు ఉన్నారు.





# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 194 వ మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు మేడి రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం



మేడి బిక్షమయ్య, మల్లిఖార్జున రావు, శశి, రేయాన్ష్ ఆదినరసింహ, వేమూరి సుధాకర్ రావు, శ్రీలక్ష్మి, రాహుల్, ఉదయ్ వెంకటేష్, నాగరాజు, మాణిక్యం, మధులిక, చరణ్



తేజ్ ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులు డి. కటరీ తిరుపతయ్య,శిరీష,బ్యాటరీచారి ఉమామహేశ్వరరావు,పెద్ది శేషు,ఆకుల పుల్లారావు,క్రాంతి బిఎల్ఎన్ రెడ్డి బి. సత్యం,వి.రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్,రంగా.శ్రీను,ప్రకాష్,లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



# కలకోవలో స్మశానవాటిక భూమి ఆక్రమణ -- సర్వే చేయాలని విజ్ఞప్తి



**మునగాల ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

మునగాల తాసిల్దార్కి కలకోవ గ్రామంలో మైనార్టీ స్మశానవాటిక స్థలం ఆక్రమణకు గురైన విషయమై గ్రామపంచాయతీ తరఫున వినతిపత్రం సమర్పించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి , మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య (గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), పనస శంకర్, సురభి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రంలో, కలకోవ గ్రామంలోని మైనార్టీ స్మశానవాటిక స్థలం ప్రస్తుతం ఆక్రమణకు గురైనందున, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే స్థలాన్ని సర్వే చేసి, సరైన హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పంట పొలాల్లో అగ్నిప్రమాదం

**మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):**

ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని పంట పొలాలలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటన మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలో మంగళవారం జరిగింది. ముశిపట్ల శివారులోని పంట పొలాలలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న గంధమాల కిష్టయ్య, గురజాల మొగులయ్య, ముప్ప వెంకటరెడ్డి రైతుల పొలాలలో అగ్ని ప్రమాదం సంభవించగా వరి కోయలకు అంటుకొని మంటలు లేచాయి. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది స్పందించి తీవ్ర నష్టశీ జరగకుండా మంటలను చల్లార్చారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించకుంటే వీరి పొలాలకు పక్కనే ఉన్న బద్దం



రాజిరెడ్డి, కొట్టం గడ్డివాములు దగ్ధమయ్యే అవకాశం ఉండేది. సకాలంలో స్పందించి మంటలను ఆర్పిన అగ్ని మాపక సిబ్బందికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా సీతారామాంజనేయ స్వామి ప్రధమ వార్షికోత్సవం

నాంపల్లి, ఏప్రిల్,28(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయ సన్నిధిలో సీతారామాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం ఆలయ వేడుకలు భక్తులు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. విశేష అలంకరణ, వేద పండితుల మంత్రోచ్చారణాలతో ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా అల్లంపల్లి ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ గోలి గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి తిరుమణి శేఖర్, కార్యవర్గ సభ్యులు పానగంటి మహేష్, నాంపల్లి నారయ్య, సింగారపు గిరి ఎన్నికైనారు. స్వామి వారి ప్రథమ వార్షికోత్సవం ఆలయ చైర్మన్ కోట రఘునందన్ ఆధ్వర్యంలో జరిగింది.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి బిబిఅదనపు కలెక్టర్ భాస్కర రావు



**మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పి .హెచ్.సి డాక్టర్ వీణను ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. హాజరు రిజిస్టర్ పరిశీలించి ఆస్పత్రులలో పని చేసే సిబ్బందిని ఒక్కొక్కరిని ఆరా తీయగా జూనియర్ అసిస్టెంట్ షకీల్ ఏలాంటి సెలవు పెట్టకుండా ఆస్పత్రికి రాక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు తక్షణమే మెమో జారీ చేయాలని డాక్టర్ ను ఆదేశించారు. ఇద్దరు ఉద్యోగులు సెలవు పెట్టినప్పటికీ రిజిస్టర్లు సిఎల్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో ఓపి పేషెంట్లు లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి అపరిశుభ్రంగా ఉన్న చెత్తను మున్సిపల్ సిబ్బందితో క్లీన్ చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీణ, ఎంపీడీవో బాలాజీ, ల్యాబ్ టెక్నీషియన్ జనార్ధన్, సిబ్బంది మధు, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్టేట్ ర్యాంకర్ శివర్ల ధరణి ని అభినందించిన మంత్రి కోమటిరెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల ఇంటర్ ఫలితాలలో 994 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన శివర్ల ధరణిని మంగళవారం రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన శివర్ల యాదగిరి, జ్యోతి దంపతుల కుమార్తె అయిన ధరణి స్థానిక మైనార్టీ గురుకులంలో బైపిసి చదువుతూ 1000 మార్కులకు గాను 994 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. మంగళవారం మిర్యాలగూడ వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) క్యాంపు కార్యాలయంలో చీఫ్ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ లతో కలిసి విద్యార్థినిని అభినందించారు. పట్టుదలతో చదివితే విద్యార్థులు ఎంతటి లక్ష్యాన్నైనా సాధిస్తారని అన్నారు. ప్రభుత్వ గురుకులాలలో కూడా నాణ్యమైన విద్య అందుతుంది అనటానికి ధరణి సాధించిన విజయమే నిదర్శనం అన్నారు. మరిన్ని విజయాలతో రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ధరణి ని అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ ఆడోత్ అశోక్, వార్డ్ ఇంచార్జ్ అంబటి కృష్ణ, యూత్ విభాగం నియోజకవర్గ కన్వీనర్ నాగు నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ జోలికొస్తే సహించేది లేదు

## 'ఒంటెద్దు'కు కాంగ్రెస్ శ్రేణుల స్ట్రాంగ్ వార్నింగ్!

## వార్డు మెంబర్‌గా గెలవలేని నీవా దేశ భక్తుడైన ఉత్తమ్

చేసిన నిరాధారమైన, నీచమైన ఆరోపణలను ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నరసింహారెడ్డిపై ఫిర్యాదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ గారికి కంప్లైంట్ అందజేశారు.

### నీ స్థాయి ఎంత? నీ చరిత్ర ఎంత?

ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయంగా కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని అసమర్థులు, దేశ రక్షణ



## కుమార్ రెడ్డిని విమర్శించేది?

## కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

## వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్!

## కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**కోదాడ రూరల్, మార్చి 28( ప్రజాజ్యోతి)**

రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు శ్రీ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిపై అవాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదని కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ సాక్షిగా ఒంటెద్దు నరసింహారెడ్డి

కోసం సరిహద్దుల్లో పైలట్‌గా పనిచేసి ప్రాణాలకు తెగించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి స్థాయిని విమర్శించడం సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని ఎద్దేవా చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రజాభిమానాన్ని పొంది, నేడు రాష్ట్ర ప్రగతి చక్రంలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రిపై అసత్య ఆరోపణలు చేయడం నీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.కేవలం రాజకీయ లబ్ధి కోసం, ప్రజలను తప్పుదోవ పట్టించడమే ధ్యేయంగా నరసింహారెడ్డి వ్యవహరిస్తున్నారని, ఇలాంటి శక్తులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మంత్రి ఉత్తమ్ కు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకునే ఏ శక్తిని వదిలిపెట్టబోమని ఆయన ఘాటుగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఎక్స్ వైస్ ఎంపీపీ మందలపు శేషయ్య,ఈర్ల సీతారాం రెడ్డి, బాసబోయిన భాస్కరరావు, పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. వీరితో పాటు కోదాడ రూరల్ సర్పంచులు పాలకి సురేష్, బల్గురి స్నేహ దుర్గయ్య, మందుల నాగయ్య, హాజీ నాయక్, కన్నా రెడ్డి మరియు నాయకులు జయసింహారెడ్డి, రాములు నాయక్ సహా ఇతర మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రికి మద్దతుగా నిలిచారు.



# అభినయ కళా సమితి ఉపాధ్యక్షుడు మహమ్మద్ జానీ మృతి !

**మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):**



సుదీర్ఘకాలం అభినయ కళా సమితి కళాకారునిగా ఉపాధ్యక్షుడిగా, కార్యదర్శిగా మోత్కూరు ప్రాంత సాంస్కృతిక రంగానికి సేవలు అందించిన మహమ్మద్ జానీ( అస్రఫ్ అలీ ) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మధ్యాహ్నం కన్నుమూశారు. 1995-2002 మధ్య కాలంలో అభినయ కళా సమితి ప్రదర్శించిన నవతరం, సంధిగ్ద సంధ్య వంటి నాటకాల్లో కీలకమైన పాత్రలు ధరించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని చాలా మంది ప్రముఖుల చేత అవార్డులు కూడా అందుకున్నారు. జానీ మరణం మోత్కూరు ప్రాంత కళారంగానికి తీరని లోటని అభినయ కళా సమితి అధ్యక్షుడు, ప్రముఖ రచయిత అభినయ శ్రీనివాస్ తెలిపారు. సంస్థ కళాకారులు సతీష్, దుద్దుల నరసయ్య, గుంటి దేవా, ఉపేంద్ర చారి అక్బర్ అలీ, నక్క శంకర్, బుంగపట్ల యాకయ్య, జంగ శ్రీను, నాగరాజు, నరసింహ చారి, దొంతోజు శ్రీనివాసచారి జానితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని నివాళులు అర్పించారు. మహమ్మద్ జానీ మన మోత్కూరు వాట్సాప్ గ్రూపులో సభ్యునిగా కొనసాగుతూ వాట్సాప్ గ్రూప్ చేసే స్వచ్ఛంద సామాజిక సేవా కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషించేవాడు. ఆయన మృతి తీరని లోటని మన మోత్కూర్ వాట్సాప్ గ్రూపు సభ్యులు దబ్బేటి సోంబాబు గౌడ్ , కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, గంధం శ్రీను, గాదెనబోయిన నాగరాజు తదితరులు జానీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# పెట్రోల్ బంకుల వద్ద వాహనదారుల బారులు

### రెండు రోజుల నుండి ఇబ్బంది పడుతున్న వాహనదారులు

**ఆలేరు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**

వానదారులు పెట్రోల్ డీజిల్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో రెండు రోజుల నుంచి పెట్రోల్ బంకు లకు వాహనదారులు బారులు తీరుతున్నారు. పెట్రోల్ కొరత లేదంటూ బంకు నిర్వాహకులు చెబుతున్నప్పటికీ వాహనదారులు అవేమీ పట్టించుకోకుండా రెండు రోజుల నుండి బంకు చుట్టూ పెట్రోల్ డీజిల్ కోసం తిరుగుతున్నారు. కొంతమంది బంకు నిర్వాహకులు బంకులు మూత వేయడంతో వాహనదారులు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంకుల చుట్టూ క్యూలైన్లో వాహనాలు పెట్టుకుని గంటల తరబడి నిలబడుతున్నారు అలా నిలబడ్డ పెట్రోల్ తిక్కపోవడంతో వాహనదారులు నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలేరు మండలంలోని రెండు పెట్రోల్ బంకులు ఉండగా భారత్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ డీజిల్ లేదని వాహనదారులు చెప్పినప్పటికీ ఇండియన్ పెట్రోల్ బంకు ముందు వాహనదారులు ఉదయం నుండి లైన్ కడుతున్నారు. కొందరు వైతే వాహనం తీసుకురాకుండా వాటర్ బాటిళ్లు డీజిల్ క్యాన్లు బంకు దగ్గరికి తీసుకువచ్చి పెట్రోల్ డీజిల్ పోయమని చెప్పినప్పటికీ అవేమి పట్టించుకోకుండా వచ్చిన వాహనాలకు పెట్రోల్ డీజిల్ అందిస్తున్నారు. బంకు యజమాన్యానికి వాహనదారులకు ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద మొదలైంది.





# ఉపాధి హామీ కూలీలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

మునగాల, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):

వేసవికాలంలో పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదారావు ఆధ్వర్యంలో మునగాల మండల కేంద్రంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతల మధ్య కష్టపడి పనిచేస్తున్న కూలీల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము ఈదారావు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు ఎండ తీవ్రతను ఎదుర్కొంటూ శ్రమిస్తున్నారని, వారికి కొంత ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అవసరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా కూలీల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, మాజీ ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా కూలీలు పండ్లు మజ్జిగ అందజేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# పేదల ఆరోగ్యమే లక్ష్యం, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిమ్మిరాలలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం**

**ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొత్త గురవయ్య**

**ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా సర్జరీల సౌకర్యం**

కోదాడ రూరల్, మార్చి 28 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్యం చేరువ చేసేందుకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మండల గ్రామ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, చిమ్మిరాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్య అన్నారు. మంగళవారం కోదాడ మండలం చిమ్మిరాల గ్రామ పరిధిలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సూర్యాపేట ఏరియా హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మెగా ఉచిత వైద్య శిబిరాన్ని" ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కొత్త గురవయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈ ఉచిత వైద్య సేవలు ఒక వరం లాంటివని పేర్కొన్నారు. చిమ్మిరాల మరియు మంగలతండా గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకోవడం శుభపరిణామమని ఆయన కొనియాడారు.

**ఉచిత పరీక్షలు – మెరుగైన చికిత్స:**

శిబిరానికి విచ్చేసిన రోగులకు వైద్య సిబ్బంది రక్తపోటు , మధుమేహం వంటి సాధారణ పరీక్షలతో పాటు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, శిబిరంలో పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికీ వైద్యులు సూచించిన మందులను ఉచితంగా అందజేశామని తెలిపారు. వైద్య పరీక్షల్లో ఎవరికైనా తీవ్రమైన సమస్యలు ఉండి, ఆపరేషన్ అవసరమని తేలితే, వారికి



సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వ ఖర్చుతోనే ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని వెల్లడించారు. రోగులను ఆసుపత్రికి తరలించే విషయంలోనూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

**వైద్య బృందానికి అభినందనలు:**

దూర ప్రాంతం నుండి వచ్చి గ్రామస్థులకు సేవలందించిన సూర్యాపేట ఏరియా హాస్పిటల్ డాక్టర్లకు, నర్సింగ్ సిబ్బందికి మరియు ఇతర సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో వైద్యుల పాత్ర అమోఘమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చిమ్మిరాల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బండ్ల సైదులు, గ్రామ కార్యదర్శి వీరబాబు, గ్రామపాలక వర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించం

**ఒంటెద్దు నరసింహారెడ్డిపై యువజన కాంగ్రెస్ ఆగ్రహం**

**యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్**

కోదాడ టౌన్,ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి చేసిన విమర్శలను కోదాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం కోదాడలో నిర్వహించిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే నరసింహారెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే




తెలంగాణ భవన్ వేదికగా ఇటువంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. మంత్రిపై చేసిన వ్యాఖ్యలకు నరసింహారెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, కోదాడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోళ్ల ఆనంద్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ నాగుల్ పాషా, సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్స్,వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**యువ నాయకుడు అసర్ల రాజు యాదవ్**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున టిఫిన్ బాక్స్ మరియు వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన యువ నాయకుడు ఆసర్ల రాజు యాదవ్ అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలందరూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు విరివిగా తాగి మీరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసర్ల రాజు యాదవ్ తో పాటు ఆసర్ల శ్రీనివాస్,బండి శ్రీనివాస్, వరదోలు మల్లేశం, వరదోలు సాగర్, వరదోలు తిరుపతి, మ్యాదరబోయిన వంశీ,ఫీల్డ్ అసిస్టెంట్ శీను, పెర్కా నవీన్ కుమార్, ఏటి రజనీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిఫిన్ బాక్స్ వాటర్ బాటిల్స్

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**యువ నాయకుడు అసర్ల రాజు యాదవ్**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున టిఫిన్ బాక్స్ మరియు వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన యువ నాయకుడు ఆసర్ల రాజు యాదవ్ అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలందరూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు విరివిగా తాగి మీరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసర్ల రాజు యాదవ్ తో పాటు ఆసర్ల శ్రీనివాస్,బండి శ్రీనివాస్, వరదోలు మల్లేశం, వరదోలు సాగర్, వరదోలు తిరుపతి, మ్యాదరబోయిన వంశీ,ఫీల్డ్ అసిస్టెంట్ శీను, పెర్కా నవీన్ కుమార్, ఏటి రజనీకాంత్, రాజేష్

# అటిజం నివారణకు నూతన పరిశోధనలు

గత నాలుగు నుంచి ఐదు దశాబ్దాల కాలంలో ఆందోళనకరంగా పెరుగుతున్న ఆటిజం కేసులు ప్రపంచవ్యాప్తంగా శ్రద్ధను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం పుట్టే ప్రతి 50 మంది పిల్లల్లో ఒకరు ఆటిజంతో బాధపడుతున్నారని అంచనా. ఇదే ధోరణి కొనసాగితే రానున్న రెండు దశాబ్దాల్లో ప్రతి 10 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రిస్ ప్లేస్ ఆటిజం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి కీలక పరిశోధనలను ప్రస్తావించారు.

# పిల్లలపై డ్రగ్స్,సోషల్ మీడియా ప్రభావం పడకుండా అప్రమత్తంగా ఉండాలి - వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ):**

డ్రగ్స్ సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై పడకుండా తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ





మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంగళవారం ఇస్లాంపుర సెక్టార్ పరిధిలోని కె.ఎల్.ఎన్ కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మాదకద్రవ్యాల వినియోగం, అరికట్టడం సైబర్ నేరాలు,కిషోర బాలికల గర్భధారణ తదితర అంశాలపై అవగాహన క ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమతతో కలిసి శైలజ ముఖ్యతిధిగా హాజరై మాట్లాడారు. దేశానికి వెన్నెముక యువత అని, యువత విద్యారంగం లో రాణించాలన్నారు. కానీ ప్రస్తుతం కొందరు యువత మత్తు కు బానిసలై తల్లిదండ్రులతో పాటు సమాజానికి ఇబ్బందులు కలిగిస్తున్నారన్నారు. బాల నేరస్థులుగా మారుతున్నారన్నారు. ఆధునికత మోజులో పిల్లలు సోషల్ మీడియాకు బానిసలు తప్పు త్రోవ పడుతున్నారని, పిల్లలు అలా దారి తప్పకుండ తల్లిదండ్రులు గురువులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని కోరారు. బాల్య వివాహాలు,అక్రమ దత్తత, సోషల్ మీడియా ప్రభావం,డ్రగ్స్ తదితర చెడు అంశాలపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మనాయక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లీగల్ ఆఫీసర్ వెంకన్న, అంగన్వాడీ సూపర్వైజర్ కే నాగమణి,నజీమా మహమ్మద్, ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాస్, టీచర్ కుర్ర కృష్ణకాంత్, కేఎల్ఎన్ కాలేజ్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎన్జీవోస్ దారం మల్లేష్ యాదవ్, కవిత, అంగన్వాడి టీచర్స్ చిన్నమ్మ,నర్మద, లత,సంధ్య,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు

## - బుద్ధుని జీవితాన్ని తెలుసుకోవాలి ఆచరించాలి

## - స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శ్రీనివాస రావు

**నాగార్జునసాగర్,ఏప్రిల్,28 ప్రజా జ్యోతి**

గౌతమ బుద్ధుని జీవితం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ పి.వి.శ్రీనివాస రావు అన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన నాగార్జునసాగర్ లోని బుద్ధవ నాన్ని తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్లు పి వి.శ్రీనివాసరావు,మొహసిన పర్వీన్,దేశాల భూపాల్,బి.అయోధ్య రెడ్డి లు మంగళ వారం సందర్శించారు. సోమవారం రైట్ ఇన్ఫర్మేషన్ ఆక్ట్ పైన సూర్యాపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.సోమవారం రాత్రి నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి మిర్యాలగూడ ఇంచార్జ్ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం టూరిజం లాంచిలో నాగార్జున సాగర్ జలాశయంలో కాసేపు విహరించిన అనంతరం బుద్ధవనం సందర్శించారు.బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనములోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించారు.అనంతరం వీరు బుద్ధ చరిత వనం,ధ్యానవనం,స్థూప వనాలను సందర్శించారు.మహా స్తూపం





అంతర్భాగం లోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు.మహా స్థూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు వీరిచే బుద్ధ జ్యోతులను వెలిగించి బుద్ధవనం కండువాలతో,బ్రోచర్లతో సత్కరించారు.వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధ వనం విశేషాలను వివరించారు.వీరితోపాటు స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ల కార్యదర్శులు కే.ప్రమీల,డి జె. వరలక్ష్మి,జే.రాము,పెద్దవూర తాసిల్దార్ బానోతు కాసిం,ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి,ఎస్ఐ ముత్తయ్య తదితరులు ఉన్నారు.



# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

## గ్రామ సర్పంచ్ బెదర బోయిన యాకమ్మ

**ఆలేరు ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత వైద్య శిబిరం గడిలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బీదరబోయిన యాకమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచితంగా టిబి షుగర్ పరీక్షలు చేశారు. అనంతరం ఉచిత మందులు పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ లు అనూష ,సరిత, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, హెచ్ ఈ ఓ యాకయ్య, ఏఎన్ఎం సునీత ,రత్న బాయ్, ఆశా వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ కనబర్చిన వారికి ఆర్థిక సహాయం అందజేసిన చైర్మన్ పడాల శ్రీనివాస్

**భువనగిరి,ఏప్రిల్ 28**

(ప్రజాజ్యోతి)బీడీఎఫ్,మరియు మైత్రి అకాడమీ నల్లగొండ వారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లోని,శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల వారి సౌజన్యం తో,26/4/26 ఆదివారం రోజున నిర్వహించిన,ఉచిత డిప్లమ కోర్సులు,పాలిటెక్నిక్ మోక్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక వైష్ణవి కలాశాల చైర్మన్ ముఖ్య అతిథిగా విచ్చేసి నగదు పురస్కారం అందించడం జరిగింది.మొదటి బమమతి సార. సాయి,మాధవ్ గౌడ్ (2500)రెండవ బహుమతి సార ఉదిత్ కుమార్ (500,3,వ బహమతి షేక్ మొహమ్మద్ ఫర్హాన్ లకు అందించడం) జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మధిర మల్లేశం మాట్లాడుతు విద్యార్థులు పోటీ ప్రపంచం లో ముందుండాలని అన్నారు. విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకతను బయటికి తీయడానికి ఎటువంటి మాక్ టెస్టులు,దోహదపడతాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మరియు అధ్యాపక బృందం మెరుగు మధు తదితరులు పాల్గొన్నారు.



# రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలి

### షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### నూతన పెన్షన్ లు మంజూరు చేయాలి

### తాసిల్దార్ కార్యాలయం సిపిఎం ధర్నా





**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) : రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జీ శ్రీనివాస్ ఆచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ చర్లగూడెం ప్రాజెక్టు పూర్తి చేయాలని అదే సమయంలో రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టి పనులు పూర్తి చేయాలని సూచించారు. లేదంటే సంస్థాన్ నారాయణపురం మండలం చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందే అవకాశం లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి షరతులు లేకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతులు సాగునీరు లేక కేవలం వర్షాధారంపై పంటలు పండిస్తున్నారని, పండిన పంటలు చేసిన అప్పులకే సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేకమంది పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారని, వెంటనే నూతన పెన్షన్లను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. మండలంలోని పలు గ్రామాలకు లింకు రోడ్లు పూర్తిచేసి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యుడు చింతకాయల నరసింహ, నాయకులు కడ్తాల భిక్షం, కుకుడాల మంగమ్మ, శివశక్తి లాలయ్య, చాడా నరసింహ, రాచకొండ కృష్ణ, జి. సుదర్శన చారి, రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము మల్లేశం, బొమ్మగాని శంకరయ్య, గుండు నరసింహ, పిట్ట గాలయ్య, రొమ్ముల గాలయ్య, బొడ్డుపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.

# డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం .. ఎస్ఐ కష్టాల గోపికృష్ణ



పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలకు సబ్ ఇన్స్పెక్టర్ కష్టాల గోపికృష్ణ అవగాహ కర్యక్రమం నిర్వహించి మాట్లాడారు. సైబర్ మోసాల నివారణ, మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలనపై మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మన పిల్లలను సమాజాన్ని డ్రగ్స్ భారి నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై తెలిపారు. తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ కు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. యువత డ్రగ్స్ అలవాటు పడి ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారని మత్తులో నేరాలకు పాల్పడుతున్నారని అన్నా

# ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు సహించేది లేదు

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**తుంగతుర్తి, ఏప్రిల్ 28,(ప్రజా జ్యోతి):**

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హెచ్చరించారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లో రైతుల నుండి కొనుగోలు చేసి గొట్టిపర్తి ఐకేపీ కేంద్రంలో రైతుల పేరిట విక్రయిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. జిల్లా అధికారులతో కూడిన విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మార్కెట్ సెక్రెటరీ మరియు ట్రేడర్స్ లను, ఐకెపి సెంటర్ ఇన్చార్జ్ లను మంగళవారం విచారించారు. మార్కెట్ లో రైతుల నుండి కొనుగోలు చేసి ఐకేపీకి తరలిస్తున్నట్లు విచారణలో తేల్చారు. ఇందులో కమిషన్ ఏజెంట్ సోమా ఆంజనేయులు, డ్రైవర్ ల పాత్ర ఉన్నట్లు గుర్తించారు..ఈ క్రమంలో అక్రమాలలో ఎవరెవరి పాత్ర ఉన్నది తేల్చేందుకు తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో అధికారులు ఫిర్యాదు చేశారు. కమిషన్ ఏజెంట్ ఆంజనేయులు, డ్రైవర్ మణి కుమార్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# మే ఒకటి నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరం

### విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సిలివేరు సైదులు



**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) : మే ఒకటి నుంచి నెలరోజుల పాటు విద్యార్థులకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిలువేరు సైదులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వాహకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ స్పోర్ట్స్ క్లబ్, జిల్లా యువజన క్రీడా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ శిబిరంలో 8 నుంచి 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు వివిధ క్రీడలు అథ్లెటిక్స్ విభాగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లుగా తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ క్రీడా ఈ క్షణ శిబిరం నిర్వహించనున్నట్లు, దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సైదులుకోరారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లెటర్ జాంతానై...

### ఇందిరమ్మ ఇల్లు 19 స్క్వేర్ ఫీట్లు ఎక్కువ నిర్మించారు బిల్లు ఇవ్వ ఇవ్వలేం..

### బిల్లు కోసం లబోదిబోమంటున్న గిరిజన మహిళ బుజ్జి





**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) : అవగాహన లోపంతో 19 స్క్వేర్ ఫీట్లు ఇందిరమ్మ ఇల్లును ఎక్కువ నిర్మించడమే ఆ గిరిజన మహిళ చేసిన తప్పయింది. ఎక్కువ స్క్వేర్ ఫీట్లలో ఇంటిని నిర్మించినందుకు ఇందిరమ్మ ఇంటి బిల్లును ఇవ్వలేమని ఇంజనీరింగ్ అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారు. తెలియక ఎక్కువ నిర్మించినా సరే మానవత్వంతో ఇంటి బిల్లును ఇవ్వాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలెక్టర్కు సూచించిన అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. సంస్థాన్ నారాయణపురం మండలం పోర్లగడ్డ తండాలో ఉదావత్ బుజ్జి గిరిజన మహిళ కు ఇందిరమ్మ ఇల్లు మంజూర అయింది. సంతోషంగా ఇంటి నిర్మాణం చేపట్టారు. గోడల వరకు ఇంటిని నిర్మించారు. బేస్ మెంటల్ లెవల్ లో ఒకసారి బిల్లును ఇచ్చిన అధికారులు రెండోసారి బిల్లు ఇవ్వడానికి నిరాకరించారు. 19 స్క్వేర్ ఫీట్లు విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున తాము బిల్లు ఇవ్వలేదని చేతులెత్తేశారు. చేసిన పొరపాటు గ్రహించిన సదరు గిరిజన మహిళ ఎమ్మెల్యే చుట్టూ తిరిగి మద్దతు లేఖను కలెక్టర్కు ఇప్పించారు. అయినా సరే తాము బిల్లు ఇవ్వలేమంటూ అధికారులు చేతులు ఎత్తేశారు. తనకు సొంత ఇల్లు లేదని కుటుంబంతో సహా ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బిల్లు, బిల్లు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి సహకరించాలని గిరిజన మహిళ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నిషేధిత ఉత్పత్తులు దుకాణాలలో ఉంచితే కఠిన చర్యలు -సీఐ చరమంద రాజు

**హుజూర్ నగర్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సూర్యపేట జిల్లా ఎస్పీ ఎన్.నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గజ్జె చరమంద రాజు ఆధ్వర్యంలో పాన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషేధిత పదార్థాల విక్రయం జరుగుతుందా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. గుట్కా, ఖైనీ వంటి నిషేధిత ఉత్పత్తులను నిల్వ ఉంచిన దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. పాన్ షాపు యజమానులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ తనిఖీలు స్థానిక ప్రజల్లో చైతన్యం పెంచడమే కాకుండా, మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టడంలో భాగంగా చేపట్టిన చర్యగా పోలీసులు తెలిపారు. కార్యక్రమాలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంధనం కొరతతో పెట్రోల్ బంక్ లు మూత

## రోజువారీ జీవనానికి ఆటంకం




**మునుగోడు, ఏప్రిల్, 28, (ప్రజా జ్యోతి )**

మునుగోడు మండల పరిధిలోని పెట్రోల్ బంక్ ఆకస్మికశీగా రెండు నుండి పెట్రోల్ బంకులు బంద్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా వాహనాలు దారులు ఇంధనం కోసం వేరే గ్రామాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది ఉద్యోగులు రైతులు విద్యార్థులు రాకపోకలు కు ఇబ్బందులు పడుతున్నారు అత్యవసర సేవలకు కూడా ఆటంకం కలుగుతుం ది ఇదే అదునుగా చూసుకోని కొంతమంది దళారులు 50 లీటర్ల క్యాన్లలో స్టాక్ పోయించుకుని అధిక మొత్తంలో వాహనదారుల నుండి వసూళ్లకు పాల్పడుతున్నారు బంకు లు బందు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలవకపోవడంతో ప్రజలు అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వాహనదారులు కోరుకుంటున్నారు.

# ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలు... పోలీసులకు ఫిర్యాదు




చింతలపాలెం, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి): నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఒంటెద్దు నరసింహారెడ్డి పై క్రిమినల్, పరువు నష్టం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సందీప్ రెడ్డికి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా నరాల కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అసత్య ప్రచారాలు చేయటం దురుద్దేశపూరితమని అన్నారు. హుజూర్నగర్ అభివృద్ధి కోసం ఉత్తమ్ తీసుకుంటున్న చర్యలను చూసి ఓర్వలేక ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సహించరానిదని, ఇటువంటి చర్యలు సమాజంలో అపోహలు, ఉద్రిక్తతలకు దారితీస్తాయని అన్నారు. తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మల్లెల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ రంగంలో ఆవిష్కరణలే లక్ష్యం: ప్రొఫెసర్ ధవలే

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): ఔషధ రంగంలో సరికొత్త ఆవిష్కరణల దిశగా పరిశోధనలు సాగాలని సావిత్రిబాయి ఫూలే పుణే యూనివర్సిటీ ప్రొఫెసర్ దిలీప్ దత్తాత్రయ్ ధవలే పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశముఖీ విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన రెండ్రోజుల జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది.

సదస్సులో వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు ఔషధ తయారీ రంగంలోని తాజా పరిశోధనలను వివరించారు. విద్యార్థుల పేపర్ ప్రజంటేషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ




పరిశోధనా పత్రాలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీనేజీ ప్రెగ్నెన్సీ గురించి అవగాహన కల్పించిన ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి అరుణకుమారి.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కిషోర్ బాలికల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లెందు ఎంఈఓ మాచర్ల ఉమాశంకర్,ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ అరుణ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి, బాల్య వివాహాల గురించి, చట్టాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చన, ఆర్ బి ఎస్ కే డాక్టర్, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం ఆశ, తల్లులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు రెండు పడక గదుల ఇండ్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు అందించడం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహణ

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన కార్యక్రమాన్ని మల్దకల్ గ్రామ రైతు వేదికలో నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరప్ప మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ మధ్య అనుసంధానం పెంపొందించడమే లక్ష్యమని, ఆధునిక సాంకేతికతలను రైతులకు చేరవేసి దిగుబడులు, ఆదాయం పెంచడంలో ఇది దోహదపడుతుందని వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. బి. ప్రశాంత్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, పంట మార్పిడి, మార్కెట్ గిరాకీ ఉన్న పంటల సాగుపై సూచనలు ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించగా, ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రవీణ్ మినుములు, కందుల పంటలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన రకాలతో నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా ఆదాయం పెంపుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపరచడం, మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రసాయన వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.